RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:69 FRIDAY,AUGUST 7,2026 PAGES:12 COST: 2/-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :69 శుక్రవారం, ఆగష్టు 7, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణ మహిళలకు భలే గుడ్ న్యూస్..



ఎలక్ట్రిక్ వాహనాలు ఇక కేవలం పర్యావరణ పరిరక్షణకే పరిమితం కావడం లేదు. ఉపాధి కోసం కొత్త అవకాశాలను కూడా తెరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్త్రీనిధి ద్వారా ప్రత్యేక రుణ పథకాన్ని అందుబాటులోకి తీసుకురానుంది.

## అమెరికా రాయబారితో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ



తెలంగాణ విద్యార్థులకు వీసా స్లాట్లు పెంచాలన్న సీఎం

రాష్ట్రంలో పెట్టుబడులకు అమెరికా కంపెనీలకు ఆహ్వానం

2

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు



### ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

- సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం
- డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మంజూరైన 1.05 కోట్ల లామినేటెడ్ (పీవీసీ) స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించనుంది. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒకేసారి లబ్ధిదారులకు కార్డులు అందజేయనున్నారు. క్యూఆర్ కోడ్, ఆధునిక భద్రతా ఫీచర్లతో రూపొందించిన ఈ కార్డులు వాటర్‌ప్రూఫ్‌గా ఉండటంతో పాటు సులభంగా వినియోగించుకునేలా రూపొందించారు తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాలకు మరో కీలక సంక్షేమ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మంజూరైన 1.05 కోట్ల లామినేటెడ్ ప్రజాపంపిణీ వ్యవస్థ మిగతా2లో



## కేటీఆర్ ను కలిసిన ప్రకాష్ అంబేద్కర్

- కేటీఆర్ నివాసానికి వచ్చిన ప్రకాష్ అంబేద్కర్ 2
- ప్రకాష్ అంబేద్కర్ ను ఘనంగా సత్కరించిన కేటీఆర్
- పలు రాజకీయ, సామాజిక అంశాలపై చర్చించిన నేతలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో వంచిత్ బహుజన్ అగాడీ అధినేత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

## ఢిల్లీలో దోస్తు గల్లీలో కుస్తీ



బీసీల పట్ల కాంగ్రెస్ వైఖరిపై తెలంగాణ రాష్ట్ర సేన.అధినేత్రి కవిత తీవ్ర ఆగ్రహం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీల సంక్షేమం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని, ప్రస్తుతం రాష్ట్రంలో బీసీ వర్గాలు అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ అధినేత్రి కవిత తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీల ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ "ఢిల్లీలో దోస్తు.. గల్లీలో కుస్తీ" తరహాలో రాజకీయం చేసున్నాయని మండిపడ్డారు. ఆమె మాట్లాడుతూ... ఉన్నతాధికార స్థానాల్లో మరియు సంక్షేమ పథకాల అమలులో బీసీలకు మిగతా2లో



## వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు రావడానికి సిద్ధమేనా కెసిఆర్..?

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (ట్విట్టర్) వేదికగా బహిరంగ సవాల్ విసిరారు.



## నకిలీ ఫైర్ ఎన్ఓసీల అంశం..



### మరో 176 కాలేజీలపై విచారణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇంటర్ కాలేజీ ల నకిలీ ఫైర్ ఎన్ఓసీల వ్యవహారం లో పోలీసుల విచారణ కొనసాగుతో ంది. మరో 48 కాలేజీ ల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. మిగతా2లో



## జీసీసీలకు తెలంగాణే బెస్ట్ డెస్టినేషన్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణకు 150 కొత్త జీసీసీలు 20 నెలల్లో రానున్నాయని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. జీసీసీలతో 1.5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. గురువారం జేఎల్ఎల్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. మిగతా2లో

## క్షుద్ర పూజల ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలి



- హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదు..
- నాకు, సీఎంకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదు
- అరవింద్, సంజయ్ చిన్నపిల్లలు..

**హైదరాబాద్, ఆగస్టు 6:** మాజీమంత్రి హరీశ్‌రావుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్షుద్ర పూజల విషయంలో ఆయన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు వెళ్లిన గుడులు క్షుద్ర పూజలకు ఫేమస్ అని చెప్పుకొచ్చారు. ఆయన ఎందుకు అక్కడ పూజలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ గౌడ్ మాట్లాడారు. తాను ఆయనను కించపరచలేదని మిగతా2లో



## ఈటల వర్సెస్ సంజయ్ పోరుకు ముగింపు

- రెండు వర్గాల పట్టుదల కారణంగా పెండింగ్‌లో పడిన 3 జిల్లాల అధ్యక్షుల నియామకాలు 2



## మీ పతనాన్ని మీరే రాసుకుంటే మేమేమీ చేయలేం కాంగ్రెస్ ప్రభుత్వానికి కూనంనేని హెచ్చరిక..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము పెద్ద పెద్ద పదవులు ఏమీ అడగడం లేదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గళమెత్తుతున్నామని స్పష్టం చేశారు. చిన్న విషయమే కదా అని తక్కువ అంచనా వేసి పక్కన పెడితే ఊరుకునేది లేదని, ముక్కే మిగతా2లో

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు

తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మంజూరైన 1.05 కోట్ల లామినేటెడ్ (పీవీసీ) స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించనుంది. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒకేసారి లబ్ధిదారులకు కార్డులు అందజేయనున్నారు. క్యూఆర్ కోడ్, ఆధునిక భద్రతా ఫీచర్లతో రూపొందించిన ఈ కార్డులు వాటర్‌ప్రూఫ్‌గా ఉండటంతో పాటు సులభంగా వినియోగించుకునేలా రూపొందించారు తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాలకు మరో కీలక సంక్షేమ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మంజూరైన 1.05 కోట్ల లామినేటెడ్ ప్రజాపంపిణీ వ్యవస్థ (రాజా) రేషన్ కార్డులను ఆగస్టు 15 నుంచి పంపిణీ చేయాలని నిర్ణయించింది. స్వాతంత్య్ర దినోత్సవం రోజునే ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి కార్యక్రమం ప్రారంభం కానుంది. అదే సమయంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకేసారి కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేయనున్నారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం పేర్కొంది. రేషన్ కార్డు ద్వారా అందే సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది సరికొత్తగా రేషన్ కార్డులు.. లామినేటెడ్ (పీవీసీ) రూపంలో రూపొందించిన నూతన రేషన్ కార్డులను అందించనున్నారు. వాటర్‌ప్రూఫ్, క్రెడిట్ కార్డు పరిమాణంలో అత్యంత ఆకర్షణీయంగా ఉండే ఈ 'స్మార్ట్' కార్డులపై క్యూఆర్ కోడ్‌తో పాటు ఆధునిక భద్రతా ప్రమాణాలను పొందుపరిచారు. అయితే, రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు ప్రభుత్వం పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందేలా తుది లబ్ధిదారుల జాబితాల ధృవీకరణను (వ-ఖ్జ) త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది.స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ముగిసిన అనంతరం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ముగిసిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. లబ్ధిదారులు సులభంగా కార్డులు పొందేలా ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు

# తెలంగాణ మహిళలకు భలే గుడ్ న్యూస్..

ఎలక్ట్రిక్ వాహనాలు ఇక కేవలం పర్యావరణ పరిరక్షణకే పరిమితం కావడం లేదు. ఉపాధి కోసం కొత్త అవకాశాలను కూడా తెరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్త్రీనిధి ద్వారా ప్రత్యేక రుణ పథకాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎలక్ట్రిక్ ఆటోలు, ద్విచక్రవాహనాలు కొనుగోలు చేసేందుకు తక్కువ వడ్డీపై రుణాలు పొందేలా ప్రణాళిక రూపొందించారు.ఎలక్ట్రిక్ వాహనాలు ఇక కేవలం పర్యావరణ పరిరక్షణకే పరిమితం కావడం లేదు. ఉపాధి కోసం కొత్త అవకాశాలను కూడా తెరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్త్రీనిధి ద్వారా ప్రత్యేక రుణ పథకాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎలక్ట్రిక్ ఆటోలు, ద్విచక్రవాహనాలు కొనుగోలు చేసేందుకు తక్కువ వడ్డీపై రుణాలు పొందేలా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం డెలివరీ సేవలు, క్యాబ్ సర్వీసులు, సరుకు రవాణా వంటి రంగాల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతోంది. నిర్వహణ ఖర్చు తక్కువగా ఉండటంతో సంపాదనలో ఎక్కువ భాగం ఆదా చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని మహిళలు కూడా ఈ రంగంలో అడుగు పెట్టేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పథకం ద్వారా కొనుగోలు చేసే ఈ-ప్యాసింజర్ ఆటోలను ప్రయాణికుల రవాణాకు ఉపయోగించడంతో పాటు ఈ-ట్రాలీ ఆటోల ద్వారా చిన్న వ్యాపారాలు, మార్కెట్ సరుకు రవాణా, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు వంటి పనులు నిర్వహించవచ్చు. అలాగే ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలతో ఈ-కామర్స్ డెలివరీలు, కొరియర్ సేవలు, ఫుడ్ డెలివరీ, ఫీల్డ్ విజిట్లు వంటి అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయి. రుణం పొందే మహిళలు ప్రైవేట్ ఫైనాన్సర్లను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా సులభ వాయిదాల్లో చెల్లించే వెసులుబాటు ఉంటుంది. దీంతో కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. మహిళలు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఈ వాహనాలను వినియోగించి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈ పథకం కింద ఈ-ప్యాసింజర్ ఆటో కొనుగోలుకు రూ.2.74 లక్షలు, ఈ-ట్రాలీ ఆటోకు రూ.3.13 లక్షల వరకు రుణం అందించనున్నారు. ఈ రుణాన్ని 60 నెలల్లో వార్షిక 11 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలి. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే సుమారు 100 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యం ఉండటంతో ఇంధన ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనం కొనుగోలుకు రూ.1 లక్ష వరకు రుణం అందించనుండగా, దానిని 48 నెలల్లో వాయిదాల రూపంలో చెల్లించే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆదాయ మార్గాలు విస్తరించడమే కాకుండా రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది. ఒకవైపు కార్బన్ ఉద్గారాలు తగ్గుతుండగా, మరోవైపు మహిళల ఆర్థిక స్వావలంబనకు కొత్త దారి ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# అమెరికా రాయబారితో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

హెచ్-1బీ వీసా నిబంధనలను సులభతరం చేయాలని, అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే తెలంగాణ విద్యార్థుల కోసం వీసా స్లాట్ల సంఖ్యను పెంచాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి ఏటా అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లే తెలంగాణ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నందున, వారికి సకాలంలో వీసా అపాయింట్‌మెంట్లు లభించేలా దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే, హెచ్-1బీ నిబంధనల్లో ఏవైనా మార్పులు చేపట్టేటప్పుడు ఆ సమాచారాన్ని ముందుగా తెలియజేయాలని, తద్వారా అమెరికాలో పనిచేస్తున్న తెలంగాణ నిపుణుల ప్రయోజనాలను కాపాడవచ్చని ఆయన సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో వివరించారు. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), లైఫ్ సైన్సెస్, ఫార్మా, స్టార్టప్‌ల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా కంపెనీలను ఆయన ఆహ్వానించారు. హైదరాబాద్‌లో తమ అంతర్జాతీయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు తెలంగాణలోని విద్యాసంస్థలతో కలిసి సంయుక్తంగా పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా ప్రోత్సహించాలని విన్నవించారు. సుమారు అరగంటకు పైగా సాగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులపై రాయబారి సెర్గియో గోర్ సానుకూలంగా స్పందించారు. అమెరికాలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న భారతీయ భాషల్లో తెలుగు ఒకటిగా ఉందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

# క్షుద్ర పూజల విషయంలో హరీశ్‌రావు వివరణ ఇవ్వాలి

**హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదు..**

తాను హరీశ్‌రావు గురించి అబద్ధాలు చెప్పలేదని మహేశ్ గౌడ్ అన్నారు. ఏమైనా ఉంటే న్యాయస్థానంలో కొట్లాడుతామని చెప్పుకొచ్చారు. తాను హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదని తేల్చిచెప్పారు. ఆయన ఎందుకు ఆ గుడులకు వెళ్లారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రానికి ఎవరు శనో, ఎవరు దరిద్రమో ప్రజలు ఎన్నికల్లో తేల్చారని తెలిపారు. తమకు మూఢనమ్మకాలు లేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ త్యాగాల గురించి తెలుసుకోవాలని అన్నారు. తమపై విమర్శలు చేయడానికి ప్రతిపక్షాలు అవకాశం ఉందని చెప్పారు.

**నాకు, సీఎంకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదు**

తనకు, సీఎం రేవంత్‌రెడ్డికి మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ కుమార్ గౌడ్ తేల్చిచెప్పారు. సీఎం, తాను రోజూ ఫోన్‌లో మాట్లాడుకుంటామని అన్నారు. నిన్న కూడా సీఎంతో ఫోన్‌లో మాట్లాడానని తెలిపారు. కో ఆర్డినేషన్ కమిటీకి అన్ని చెప్పాల్సిన అవసరం ముఖ్యమంత్రికి లేదన్నారు. తాము సీఎంని గౌరవిస్తామని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వం వేర్వేరు కాదని.. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అని తెలిపారు.

**అరవింద్, సంజయ్ చిన్నపిల్లలు..**

తన ఆడియోలు, వీడియోలు ఉన్నాయని ప్రచారం చేస్తున్నారని.. దమ్ముంటే అవి బయట పెట్టాలని మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. సీఎంకు, తనకు మంచి సఖ్యత ఉందని తెలిపారు. దొంగ చాటున ఫిర్యాదులు చేసుకునే అవకాశం కాంగ్రెస్‌లో లేదని స్పష్టం చేశారు. ఏమున్నా తాము ముఖంపైనే మాట్లాడుకుంటామని అన్నారు. బయట జరుగుతున్న విషయాలను కూడా తాము చర్చించుకుంటామని తెలిపారు. కో ఆర్డినేషన్ కమిటీలో కీలక అంశాలపై చర్చ జరిగిందని చెప్పారు. బీజేపీ ఎంపీ అరవింద్ మాటలు నీటి మూటలని ఎద్దేవా చేశారు. తన ముందు అరవింద్, సంజయ్ చిన్నపిల్లలని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.

# నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల అంశం..

హైదరాబాద్, ఆగస్టు 6: ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరో 48 కాలేజీల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఒకే తరహాలో నకిలీ ఫైర్ ఎన్‌ఓసీలు తయారు చేసినట్లు గుర్తించారు. దాదాపు 56 కాలేజీలు నకిలీ ఎన్‌ఓసీలు సమర్పించినట్లు గుర్తించిన హైడ్రా.. మరో 176 కాలేజీలపై విచారణ జరుపుతోంది. ఐదు అంతస్తులలోపు ఉన్న భవనాల అనుమతుల కోసం ఫైర్ ఎన్‌ఓసీలను హైడ్రా ఇస్తుంది. ఆఫ్‌లైన్‌లో ఎన్‌ఓసీలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఎన్‌ఓసీల కోసం హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీలు సృష్టించి ఇంటర్ బోర్డుకు కాలేజీలు సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది. ఒక్కొక్క యూనివర్సిటీకి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలను కాలేజీ యాజమాన్యాలు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్‌వోసీల కోసం జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఫైర్ మాజీ డీజీల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. హైడ్రా నివేదిక, పోలీసుల విచారణలో బయటపడ్డ అంశాలను ఆధారంగా చేసుకుని కాలేజీ యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## జీసీసీలకు తెలంగాణే బెస్ట్ డెస్టినేషన్

ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. హైదరాబాద్‌ను జీసీసీ హబ్‌గా జేఎల్‌ఎల్ ఎంచుకుందని వెల్లడించారు. జీసీసీలకు తెలంగాణే బెస్ట్ డెస్టినేషన్ అని వివరించారు. ఏఐ, డీప్‌టెక్ రంగాల్లో తెలంగాణ దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. జాతీయ జీసీసీ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతం ఉందని చెప్పుకొచ్చారు.దజీసీసీల విస్తరణలో వేగం పెరిగింది..హైదరాబాద్ కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42శాతమని మంత్రి తెలిపారు. హెల్త్‌కేర్, బయోటెక్, సెమీకండక్టర్లకు హైదరాబాద్ తొలి ఎంపిక అని వివరించారు. జేఎల్‌ఎల్ జీసీసీతో రెండేళ్లలో 1,600 ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులకు తెలంగాణ ఆకర్షణ కేంద్రమని వెల్లడించారు. ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీతో పెట్టుబడులకు కొత్త ఊపు వస్తోందని తెలిపారు. నైపుణ్యాభివృద్ధితో యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో జీసీసీల విస్తరణలో వేగం పెరిగిందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన ప్రకాష్ అంబేద్కర్

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో వంచిత్ బహుజన్ అగాడీ అధినేత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కేటీఆర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పలు రాజకీయ, సామాజిక అంశాలపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డిలతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులను ప్రకాష్ అంబేద్కర్‌కు కేటీఆర్ పరిచయం చేశారు. భేటీ అనంతరం ప్రకాష్ అంబేద్కర్‌ను కేటీఆర్ శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

## ఈటల వర్సెస్ సంజయ్ పోరుకు ముగింపు..

తెలంగాణ బీజేపీలో గత కొంతకాలంగా ఆధిపత్య పోరుతో తీవ్ర ఉత్కంఠ రేపిన మూడు జిల్లాల అధ్యక్షుల పీటముడి ఎట్టకేలకు వీడింది. పార్టీ కీలక నేతలు ఈటల రాజేందర్, బండి సంజయ్ వర్గాల నడుమ పట్టుదల కారణంగా పెండింగ్‌లో పడిన కరీంనగర్, వికారాబాద్, మేడ్చల్ (అర్బన్) జిల్లాల అధ్యక్షుల స్థానాలను భర్తీ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇరువర్గాల ముఖ్య నేతల మధ్య సుదీర్ఘంగా సాగిన చర్చల అనంతరం సయోధ్య కుదరడంతో... కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా సాయి మల్లేశం, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా యూ. రమేశ్, అలాగే మేడ్చల్ (అర్బన్) జిల్లా అధ్యక్షుడిగా గిరివర్ధన్ రెడ్డిలను ఎంపిక చేశారు. అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యమైన అభ్యర్థులకే పగ్గాలు అప్పగిస్తూ రాష్ట్ర నాయకత్వం ఈ కీలక నిర్ణయం తీసుకోవడంతో బీజేపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

## ఢిల్లీలో దోస్తు గల్లీలో కుస్తీ..!

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీల సంక్షేమం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని, ప్రస్తుతం రాష్ట్రంలో బీసీ వర్గాలు అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర సేన (ంౄా) పార్టీ అధినేత్రి కవిత తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీల ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ "ఢిల్లీలో దోస్తు.. గల్లీలో కుస్తీ" తరహాలో రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఆమె మాట్లాడుతూ... ఉన్నతాధికార స్థానాల్లో మరియు సంక్షేమ పథకాల అమలులో బీసీలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు. కేంద్రంలోని నాయకులతో లాలూచీ పడుతూ, రాష్ట్రంలో మాత్రం ప్రజలను మభ్యపెట్టే నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర సేన ఎల్లప్పుడూ పోరాడుతుందని, రాజ్యాంగబద్ధంగా అందాల్సిన ఫలాలు ప్రతి ఒక్క బీసీ బిడ్డకు దక్కేలా చూస్తామని కవిత స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి బీసీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు రావడానికి సిద్ధమేనా కెసిఆర్..?

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (ట్విట్టర్) వేదికగా బహిరంగ సవాల్ విసిరారు. కేసీఆర్ సర్.. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు వాసాలమర్రి మిమ్మల్ని పిలుస్తోంది.. ఫామ్‌హౌస్ నుంచి రావడానికి మీరు సిద్ధమేనా?" అంటూ మంత్రి పొంగులేటి ఘాటుగా ఎద్దేవా చేశారు. వాసాలమర్రిని దత్తత తీసుకుంటున్నామని గొప్పగా చెప్పుకుని, ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న ఫామ్‌హౌస్ యజమాని కేసీఆర్ మూడేళ్ల పాలనలో గ్రామంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించలేకపోయారని మంత్రి విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఇండ్లు కట్టకుండానే గృహప్రవేశాల పేరుతో ప్రచారం చేసుకున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం స్వయంగా ఇండ్లను నిర్మించి వారి చేతికి అందిస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వాసాలమర్రిలోని ప్రతి పేద కుటుంబ సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని తెలిపారు. కేసీఆర్ మిత్రురాలు అగవ్వ ఇప్పటికే ఇందిరమ్మ ఇంట్లో సంతోషంగా నివాసముంటోందని, ఊరిలో సగానికిపైగా ఇండ్ల నిర్మాణం పూర్తయి మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. మీ మిత్రురాలు అగవ్వతో పాటు వాసాలమర్రి గ్రామం మొత్తం ఇందిరమ్మ ఇండ్లతో కళకళలాడుతోందని, ఇప్పటికైనా కేసీఆర్ ఫామ్‌హౌస్ దాటి వచ్చి ప్రజల మధ్య నిలబడేందుకు సిద్ధంగా ఉన్నారా అని సవాల్ విసిరారు.

## మీ పతనాన్ని మీరే రాసుకుంటే మేమేమీ చేయలేం కాంగ్రెస్ ప్రభుత్వానికి కూనంనేని హెచ్చరిక..!

ముక్కే కదా అని పీకేస్తే ఊరుకోమని ఘాటుగా హెచ్చరించారు. ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే, మీ పతనాన్ని మీరే స్వయంగా రాసుకున్నట్లవుతుందని, అప్పుడు తామేమీ చేయలేమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మాని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## కలెక్టర్ భవేష్ మిశ్ర ను కలిసి సన్మానించిన టీజేఏ జిల్లా నూతన కమిటీసభ్యులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (తెలంగాణ పత్రిక)

టీజేఏ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ను కలవడం జరిగిందనీ టీజేఏ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఆరుగుల పోశెట్టి తెలియజేసినారు. మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో టీజేఏ ఏర్పడిన శుభ సందర్భంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కలెక్టర్ ను కలవడం జరిగిందని ఈ శుభ సందర్భంలో కలెక్టర్ భవిష్ మిశ్రా ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి పూల బొక్కెను అందజేసి నూతన కమిటీ సభ్యుల లెటర్ అందచేయడం జరిగింది.అలాగే (డిపిఆర్ఓ) జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారి విష్ణు వర్ధన్ కలసి కమిటీ సభ్యుల లెటర్ అందచేశామన్నారు. ప్రధాన కార్యదర్శి మహారాజు గంగారం, ఉపాధ్యక్షులు ఏనుగందుల సతీష్, కార్యదర్శి సిహెచ్ నర్సయ్య ,మీడియా ప్రచార కమిటీ కన్వీనర్ అంకం శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ను విజయవంతం చేద్దాం

### న్యాయవాది పంద్రం శంకర్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

ఈరోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పట్నాపూర్ మెడిగూడ రెండ్లపల్లె కొత్తపల్లె గ్రామాల ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆగస్టు 9 తేదీన బోథ్ మండల కేంద్రం లోని కొమురం భీమ్ విగ్రహం వద్ద జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని ప్రతి ఆదివాసీ ఘనంగా జారుకుందాం మన గొప్ప సాంస్కృతిక సంప్రదాయాలు ఐక్యమాత్యం తో సాంప్రదాయ వేసాధారణ తో డోలు వాయిద్యాలు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని ఘనంగా నిర్వహిద్దాం అని పిలునిచ్చారు ఈకార్యక్రమంలో సర్మేడీలు ఆడేం భీంరావ్ మాడవి గంగారాం కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వశ్వర్ రావు పట్నాపూర్ మాజీ సర్పంచ్ తొడసం గోపాల్ నక్కల్ వాడ ఉపసర్పంచ్ నాగోరావ్ ఆయా గ్రామాల పటేల్లు దేవరీలు ప్రజలు యువకులు పాల్గొన్నారు

## రూ.3.50 కోట్ల గంజాయి కాల్చివేత

**-696.1 కేజీల అదేశాల మేరకు దహనం.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 6



ఖమ్మం జిల్లా కొత్తగూడెం జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ సేష్టన్లలో పట్టుబడిన రూ. 3.50 కోట్ల విలువ చేసే 696.1 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి అదేశాల మేరకు గురువారం కాల్చివేశారు. కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్‌లో 316.07 పేజీల గంజాయిని, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లోని 329.51 కేజీల గంజాయిని, పాల్వంచ ఎక్సైజ్‌స్టేషన్‌లో 43.62 కేజీల గంజాయిని, మణుగూర్ ఎక్సైజ్ స్టేషన్ లోని 6.9 కేజీల గంజాయిని ప్రభుత్వ అమోదం పొందిన ఏ డబ్ల్యూఎస్ కన్సెటెనింగ్ గొపాల్‌పేట్ తల్లెడ మండలంలోని గంజాయి కాల్చివేత పరిశ్రమ లో కల్చివేశారు. నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల్‌లోని 32 కేసుల్లో పట్టుబడిన గంజాయిని దహనం చేయాలని ఖమ్మం డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి ఇచ్చిన అదేశాల మేరకు ఈఎస్ శ్రీనివాసరెడ్డి సీఐలు ఇతర సిబ్బంది కలిసి గంజాయిని కాల్చివేశారు.

# మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





తానూర్:06ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన తానూర్ లో ఫంక్షన్ హాల్ లో గురువారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్య కర్తలు కేక్ కట్ చేసి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రజాసేవలో చేసిన సేవలను కొనియాడుతూ, ఆయురారోగ్యాలతో దీర్ఘ యూష్షు కలగాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నిక ల్లో విఠల్‌రెడ్డికీ ప్రజలందరూ అండగా నిలిచి, అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నారాయణరావు పటేల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, మాజీ జెడ్పిటిసి ఉత్తం భలేరావు, మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి, తానూర్ సర్పంచ్ జాదవ్ సుగంధ మాధవ్ రావు పాటిల్ , మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ గని, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సాయినాథ్ పాటిల్, ధర్మేందర్ ,భీమ్ పవార్, సుభాష్, యోగేష్, గైక్వాడ్ సాయినాథ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లి పాలే-బిడ్డకు ఆరోగ్య రక్ష

**-పిల్లలకు తల్లిపాలే అమృతం: సర్పంచ్ సుగంధ**

తానూర్:06ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామసర్పంచ్ సుగంధ హాజరై అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్వైజర్ నికిత మాట్లాడుతూ అమ్మపాలు అమృతంతో సమానమాని అన్నారు. తల్లిపాలు వార్షికోత్సవం సందర్భంగా 5వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి, గర్భిణీలు, బాలింతలకు, వివరించారు.బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే భవిష్యత్తులో ఎలాంటిజబ్బులు రాకుండ నివారించవచ్చని సూచించారు.తల్లిపాలు బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యానికి మేలు చేస్తాయని స్పష్టం చేశారు. రొమ్ము క్యాన్సర్, వంటి వ్యాధులను అరికట్ట వచ్చున్నారు. పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలలు పాటు బిడ్డకు తల్లిపాలే అందించా లన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు, అనిత ,సావిత్ర, సరస్వతి ,మనిషా ,వందన, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, పిల్లలు, పిల్లల తల్లులు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు

# వంగల ఫౌండేషన్ చేయూతతో ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.10 వేల ప్రోత్సాహకం

పాల్వంచ, ఆగస్టు 6: ఽ



విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు వంగల ఫౌండేషన్ ముందుకు వచ్చి పదో తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక ప్రోత్సాహ కాన్ని అందజేసింది. ఈ కార్యక్రమం పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కేటీపీఎస్)లో పాఠశాల కమిటీ అధ్యక్షుడు సంగమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాల్వంచ ప్రాంతంలోని ప్రతిభావం తులైన విద్యార్థులకు వంగల ఫౌండేషన్ అందిస్తున్న సహాయం అభినందనీయమని, ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొంది స్తుందని అన్నారు. వంగల ఫౌండేషన్ ప్రతినిధి జలీల్ మాట్లాడుతూ, స్పాంజ్ ఐరన్ సంస్థలో తొలి సీఎంగా వంగల సత్యనారాయణ సేవలందించారని, ఎల్పీజీ గ్యాస్ గోదాం ఏర్పాటులో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న శ్రీమతి మీనా వంగల కుటుంబ సభ్యులు, వారి కుమార్తె చిత్ర సూడు, అల్లుడు అనిల్ సూడు ఆధ్వర్యంలో వంగల ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఈ సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన గుగులోతు ధరణి, దాసి హేమంత్, ఇరుకు స్నేహిత, చర్లకు చెందిన శరత్‌లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఒక్కొక్కరికి రూ.10 వేల విలువైన చెక్కులను జలీల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, మహాలక్ష్మి, శంకర్, శ్రీలత, శిరీష, సమ్మయ్య, రమేష్, బాబురావు తదితరులు పాల్గొని వంగల ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం





**- ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఐడీఓసీ కార్యాలయంలో ఘన నివాళి.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 6

తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫె సర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి జిల్లాకలెక్టర్ ప్రొఫెసర్ జయ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అంకితభావంతో చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆయన చూపిన మార్గం, ఆయన ఆలోచనలు భావితరాలకు స్ఫూర్తిదాయ కమని అన్నారు . సమాజ అభ్యున్నతి, ప్రజా సంక్షే మం కోసం ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ప్రజాసేవలో ఉన్న అధికారులు, ఉద్యోగులు మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు తది తరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్


# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం





**-ఐసిడిఎస్ సూపర్వైజర్లు కళావతి స్వరూప**

**-పలు గ్రామాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహణ**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 6

తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి తొలి రక్షణ కవచమని ఐసిడిఎస్ సూపర్వైజర్లు కళావతి స్వరూప అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని దమ్మన్నపేట మల్లుపల్లి జగదాంబ తండా రాజుపేట గ్రామాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆయా గ్రామల సర్పంచుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ శిశువు జన్మించిన మొదటి గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా బిడ్డకు అవసరమైన పోషకాలు అంది రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. పుట్టిన గంటలోపు ముర్రు పాలను (కొలస్ట్రం) తప్పనిసరిగా శిశువుకు ఇవ్వాలని తెలిపారు అవే బిడ్డకు తొలి టీకాల వంటివని వివ రించారు. పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చెబుతూ నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచిం చారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాత అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని చెప్పారు. రెండు సంవ త్సరాల వయస్సు వచ్చే వరకు తల్లి పాలను కొనసాగించడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగు పడుతుందని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ప్రతి నెలా చిన్నారు లను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి బరువు తూకం వేయించాలని, ఎత్తు కొలిపించుకోవాలని చెప్పారు. తద్వారా పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించ వచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆరు నెలలు పూర్తిచేసుకున్న చిన్నారులకు సంప్ర దాయ బద్ధంగా అన్నప్రాసన నిర్వహించారు ఆయా గ్రామ సర్పంచ్లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ సర్పం చులు ఉపసర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులు ఐసీడీఎస్ పర్యవేక్షకులు అంగన్వాడీ టీచర్లు ఆశ కార్యకర్తలు తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుల కంటి పరీక్షలు ప్రతి శిశువుకు తప్పనిసరిగా నిర్వహించాలి









**-యూనివర్సల్ న్యూ బోర్న్ బేబీస్ ఐ స్క్రీనింగ్ (ఆర్క్ లైట్ ఎగ్జామినేషన్) శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 6

నవజాత శిశువులలో పుట్టుకతో వచ్చే కంటి లోపాలను (నెలలోపు) ప్రారంభ దశలోనే గుర్తించి, వారికి సకాలంలో చికిత్స అందించేందుకు ప్రతి శిశువుకు జననం అనంతరం కంటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎన్- బ్లెస్ కింద నిర్వహించిన యూనివర్సల్ న్యూ బోర్న్ బేబీస్ ఐ స్క్రీనింగ్ -- ఆర్క్ లైట్ ఎగ్జామినేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశువులలో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా భవిష్యత్తులో అంధత్వాన్ని నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి శిశువుకు నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకు ఆర్క్ లైట్ పరికరం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి, అనుమానిత కేసులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని ఎం ఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలకు సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఆరోగ్య సిబ్బంది నైపుణ్యాలు మరింత మెరుగుపడి చిన్నారులకు నాణ్యమైన సేవలు అందుతాయని తెలిపారు. శిక్షణలో ఆర్క్ లైట్ పరికరం వినియోగం, రెడ్ రిఫ్లెక్స్ పరీక్ష, పుట్టుకతో వచ్చే కంటి లోపాల గుర్తింపు, రిఫరల్ విధానం వంటి అంశాలపై ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నిపుణులు సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డా. రాందాస్ ప్రోగ్రాం ఆఫీసర్, డా. దినేష్ ప్రోగ్రాం ఆఫీసర్, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు, జిల్లాలోని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎం ఎల్ హెచ్ పి లు), ఏఎన్ఎంలు (ఏ ఎన్ ఎం ఎస్) ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

ఓదెల ఆగస్టు 06తెలంగాణ పత్రిక

ఓదెల ప్రభుత్వ జూనియర్ కళాశాల,లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ మాట్లా డుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయ శంకర్ అందించిన సేవలను, వారి త్యాగాన్ని, భావజాలాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అధ్యాపకులు ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలు, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్రను విద్యా ర్థులకు వివరించారు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ జీవిత చరిత్రను వీడియో రూపంలో విద్యార్థులకు ప్రదర్శించడం జరిగింది. వీడియో ద్వారా ఆయన ఆశయాలు, తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవల గురించి విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ , అధ్యా పకులు శ్రీకాంత్,, శంకర్, రవీందర్, కవిత పూర్ణిమ, మయూరి, ఊర్వశి మరియు బోధనేతర సిబ్బంది సమ్మయ్య, శారదా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# అక్రమ మొర్రం తవ్వకాలు చేపడితే చర్యలు

**-మైనింగ్ శాఖ ఏడి తిరుమల్ రావు**

ముధోల్:06ఆగస్టు(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తీసుకోవ డం జరుగుతుందని మైనింగ్ శాఖ ఏడి తిరుమల్ రావు అన్నారు. గురువారం రెవెన్యూ, మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేపట్టారు. ఇటీవల ముధోల్ గ్రామస్తులు అక్రమ మొరం తవ్వకా లపై అధికారుల దృష్టికి తీసుకెళ్లా రు.దీంతో ముధోల్ లో ఉన్న 425 సర్వే నెంబర్లు గల భూమిలో మొర్రం తవ్వకాలను అధికార బృందం పరిశీ లించింది. అక్రమ మొర్రం తవ్వకాల ను అరిక ట్టానికి ఆ భూముల్లో సీసీ కెమెరా లు, నిఘా వ్యవస్థను పటి ష్టం చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులు చర్చించారు. అక్రమంగా మొర్రం తరలించకుండా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ఆర్ఐ నారాయణ రావు పటేల్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

టీజీవిపి ఆధ్వర్యంలో ఆచార్య జయ శంకర్ జయంతి వేడుకలు నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం ఆయన సేవలను కొనియాడారు (పుట్టిన తేదీ): ఆగస్టు 6, 1934?వర్ధంతి (మరణించిన తేదీ): జూన్ 21, 2011 ?జన్మస్థలం: అక్కంపేట గ్రామం, ఆత్మకూరు మండలం, హన్మకొండ జిల్లా ?ప్రాముఖ్యత: తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుగాంచారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతపై భావజాలాన్ని వ్యాప్తి చేశారు. తెలంగాణ ప్రజలు ఆయనను ఆత్మీయంగా "తెలంగాణ సిద్ధాంతకర్త" అని పిలుచుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలోనిర్మల్ నియోజకవర్గ కన్వీనర్ గణేష్ నిర్మల్ టౌన్ ఆత్మ రామ్. దినేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిగ్రీ కాలేజీలో బోనాల ఉత్సవాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 6



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో గురువారం రోజున బోనాల ఉత్సవాలను మహిళా సాధికారత సెల్ కో ఆర్డినేటర్ వి వాణి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ బోనాల ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభంభిస్తాయని తెలియ జేశారు ఈకార్యక్రమంలో విద్యార్థులు బోనాలను చక్కగా అలంకరించి ఆటపాటలతో అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ప్రభాకర్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్పిఓ పాక ధర్మపురి టాస్క్ కోఆర్డినేటర్ జె. శ్రావణ్ కుమార్, లైబ్రరీ అండ్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ ఆది విష్ణు, కె వి బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్,సుచరణ్, మహేష్ కృష్ణ ప్రసాద్, శంకర్, దీపిక, భార్గవి,తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ముధోల్:06ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి 72 జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బీ.పోతన్న యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మండల కేంద్రమైన ముధోల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లను పంచి పెట్టుకున్నారు. దీంతో పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు.పదవి ఉన్న లేకున్నా ప్రజల కోసం నిరంతరం కష్టపడే వ్యక్తి అని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆయేషా ఆఫ్రోజ్, పీఏసీఎఎస్ చెర్మన్ సాయి రాం,సర్పంచ్ లు షబానా ఎజాజ్ ఉద్దీన్ సర్వేష్,జై శ్రీ కాంత్ రావు,రుచిత దిగంబర్,మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, మాక్దూ మ్,రామ్ రెడ్డి,దాస సుధాకర్,వంశీ, గౌతమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రో. జయశంకర్ జయంతి



ముధోల్:06ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డా. ఆకుల దినేష్, డా. రాహుల్ విశ్వకర్మ లు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీంతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి జయశంకర్ చేసిన విశిష్ట సేవలను విస్మరించుకున్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీపీడీపీ గ్రామ అభివృద్ధి పనుల ప్రణాళికలపై సమీక్షా సమావేశం




జగిత్యాల, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండల్ మోరపల్లి గ్రామంలో సర్పంచ్ కట్ట రాజేందర్ అధ్యక్షతనలో ప్రత్యేక గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ పండ్ (జీపీడీపీ) పై పలు అంశాలపై గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రమాదేవి మాట్లాడుతూ 2026 --27 ఆర్థిక సంవత్సరానికి గ్రామంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులు మహిళ సంక్షేమ కార్యక్రమాలు గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడే "జలసిరి" ఇంకుడు గుంతల నిర్మాణం గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన తదితర అంశాలపై గ్రామ సభలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ఎస్పీ ఆఫిస్ లో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు




జగిత్యాల, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్ర పటానికి ఎస్పీ అశోక్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్ డీఎస్పీలు పురుషోత్తంరెడ్డి రాములు ఏఓ శశికళ ఆర్ఐలు సీఐలు ఎస్ఐలు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియాలో ఘనంగా కీ॥శే॥ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 6

గురువారం న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించినటువంటి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ హాజరైనారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ కీ॥శే॥ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ప్రజల అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారని, చిన్న వయస్సులోనే ఆయన తిరుగుబాటు భావనను ప్రదర్శించారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధి, ప్రజాసేవ, కర్తవ్యనిర్వహణలో ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జయశంకర్ భావితరాలకు స్ఫూర్తిదాయకులని అన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, తెలంగాణ సిద్ధాంతకర్తగా సమాజంపై చెరగని ముద్ర వేసిన మహనీయుడని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన అందించిన మేధోసహకారం, దూరదృష్టి, నిరంతర కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన బోధించిన విలువలు, నైతికత, సామాజిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ప్రజా సంక్షేమం సమాజాభివృద్ధికి అంకితభావంతో పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. తెలంగాణ ప్రగతికి ఆయన ఆశయాల సాధన దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్వోటు జిఎం గోవిందరావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటిదయూసి బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్ , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) బిబత్స, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, డివైపిఎం హరీష్ , సీనియర్ పీఓ మురళి , ఐఎన్టియూసి ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్, ఏఐటిఎయూసి ఫిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఇతర విభాగ ఆధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

-ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ.
-సిటీ స్కాన్, ఎక్స్రే సమస్యలపై అసహనం.
-రూ.25 కోట్ల క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభం
-ఆసుపత్రిలో రికార్డుల పరిశీలన.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాలని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల తీరును సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు, ఇతర సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ సిటీ స్కాన్ యంత్రం పనిచేయకపోవడం, ఎక్స్రే ఫిలింల కొరత ఉండడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సిటీ స్కాన్ మరమ్మతులు చేపట్టడంతో పాటు ఎక్స్రే ఫిలింల కొరత లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 25 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనం పూర్తయిందని, ప్రారంభోత్సవం అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. దీంతో జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ను ఆదేశించారు. ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు రోగులతో ఆప్యాయంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్థానిక కౌన్సిలర్ గంజి రాజు, కౌన్సిలర్లు జింక సూరి, శ్రీరామోజు నరేష్, ఈశ్వర్, అర్జున్, విఠల్, సూరజ్, సాత్విక్ బిజెవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు జుట్టు దినేష్, జాప ప్రసాద్, కందుల హరీష్, అచ్యుత్ రావు, తో పాటు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మల్యాల కొడిమ్యాల మండలాలకు సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం మల్యాల మండల కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిట్ నిర్మాణ పురోగతి పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యూనిట్ ఏర్పాటుకు అవసరమైన యంత్రాల కొనుగోలు నిర్వహణ విధానాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మార్గదర్శకాల మేరకు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లో బేలింగ్ మెషిన్ ష్రెడర్ మెషిన్ లిఫ్టింగ్ కార్ట్ వెయింగ్ మెషిన్ తదితర ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. మూడు మండలాలకు ఉమ్మడిగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ను ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు అవకాశం కలుగుతుందని అన్నారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణ గ్రామీణ పారిశుద్ధ్య మెరుగుదలతో పాటు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) లక్ష్యాల సాధనకు మరింత తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వర్గీకరణ రీసైక్లింగ్ రీసైక్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఈ యూనిట్ కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ పిఆర్ లక్ష్మణ్ రావు ఎంపిడివో స్వాతి తహసీల్దార్ శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ లు మహిళా సంఘం సభ్యులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జవాన్ జ్ఞాపకార్థం వివేకానంద ఆవాసానికి రూ.20 వేల విరాళం



ముధోల్:ఆగస్టు6(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలంలోని తరోడ గ్రామానికి చెందిన రైతు సిలారి గంగాధర్-- విజయలక్ష్మి దంపతులు గురువారం బైంసా పట్టణం లోని వివేకానంద ఆవాసాని కి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గత ఏడాది వారి కుమారుడు, భారత వైమానిక దళం (ఎయిర్ ఫోర్స్)జవాన్ సిలారి లక్ష్మీ ఈశ్వర్ ప్రసాద్ ప్రమాదవశాత్తు జలపాతం లో పడి మృతి చెందిన విషయం తెలిసిందే.ఆయన పుట్టినరోజు గురువారం కావడంతో,ఆయన జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు వివేకానంద ఆవాసంలోని అనాథల సంక్షేమం కోసం వంట సామగ్రి, నిత్యావసర వస్తువుల కొనుగోలుకు రూ.20 వేల నగదును విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆవాసం నిర్వాహకులు, సభ్యులు గంగాధర్--విజయలక్ష్మి దంపతుల కు కృతజ్ఞతలు తెలియజేసి, జవాన్ సేవలను స్మరించుకున్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయము నందు

# ప్రొ॥ కొత్తపల్లి జయశంకర్ 92వ జన్మదిన వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 6**

సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద తేదీ గురువారం న తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొ॥ జయశంకర్ 92వ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ & సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జనరల్ మేనేజర్ (ఎంపి) టి.శ్రీనివాస రావు విశిష్ట అతిథిలుగా, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు హాజరయ్యారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్ (ఎంపి) టి.శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ తొలి ఉద్యమ నేత, తెలంగాణ సిద్ధాంత కర్త అయిన ప్రొ×× కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలను ఇక్కడ ఇంత ఘనముగా జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందని, కార్పొరేట్ లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపు కుంటున్నామని తెలిపారు. ప్రొ॥ కొత్తపల్లి జయ శంకర్ ఆర్థికశాస్త్రంలో పీహెచ్ డి పట్టా పొంది, ప్రిన్సిపాల్ గా, రిజిష్టార్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. నీటిపైన నిధులపైనా జాతీయ అంశాలపైనా మార్గదర్శిగా తోడ్పాటు అందించారని కొనియాడారు. నీళ్ళు, నిధుల సిద్ధాంతముగా రూపొందించుకొని ప్రజలను చైతన్య పరచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జయంతి వేడుకల ద్వారా ఆయన చేసిన సేవలను వారి ఆశయాలను ముందు తరాలకు తెలియజేయటం ఎంతో ముఖ్యం అని తెలిపారు. అనంతరం ముఖ్య అతిధులు, యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి ఘనంగా పూలతో ఘన నివాళులు అర్పించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ & సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్ (ఎంపి) టి.శ్రీనివాస రావు తో పాటు గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, జిఎం(ఈ&ఎం) ఓసినపి పి.ఎలిషా, జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి ఏజేఎం మురళీధర రావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను విద్యార్థులు కొనసాగించాలి




**సింగరేణి ఉన్నత పాఠశాలలో 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**

**మణుగూరు, ఆగస్టు 6 ( తెలంగాణ పత్రిక):**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను మణుగూరులోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు ఆర్. కళ్యాణి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా ఎంతో గౌరవంగా "సార్" అని సంబోధించే ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను విద్యా ర్థులు ఆచరణలో పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. సీనియర్ ఉపాధ్యాయుడు వేణు మాట్లాడు తూ చిన్ననాటి నుంచే తెలంగాణను శ్వాసగా భావించి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రాష్ట్ర గీతాన్ని ఆలపించి తెలంగాణ గొప్పతనాన్ని చాటిచెప్పారు. బయాలజీ ఉపాధ్యాయుడు లింగంపల్లి దయానంద్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులు మస్తానయ్య, రాజసింహ, లక్ష్మి, లలిత, మమత, సరిత, రజిత, స్రవంతి, సురేష్, తాహెర్ పాషా, కృష్ణవేణి, శ్రీదేవి, సుజాత, సంధ్యారాణి, పీఈటీ నరేష్, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలు చిరస్థాయిగా నిలవాలి

**-యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి:**

**-గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

**-జిల్లా గ్రంథాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**

**కొత్తగూడెం, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):**



తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి తెలంగాణ సాధనలో ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ గారి పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత మేధావి జయశంకర్ గారని కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాలు విజ్ఞాననిలయాలుగా మారి మహనీయుల భావ జాలాన్ని ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రంథాలయ కార్యదర్శి కె. కరుణకుమారి మాట్లాడుతూ జయశంకర్ సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్మం ˇణీయమని పేర్కొన్నారు. గ్రేడ్--2 లైబ్రేరియన్ శ్రీమతి ఎస్. లలిత కుమారి, లైబ్రేరియన్ మణి మృదుల, ఆఫీస్ ఇన్‌చార్జి ఎం. నవీన్ కుమార్ మాట్లాడుతూ జయశంకర్ గారి జీవిత విశేషాలు, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర, విద్యా రంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బం ది, పాఠకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ కి ఘన నివాళులు అర్పించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**ఓదెల ఆగస్టు 06తెలంగాణ పత్రిక**

ఓదెల తహసిల్దార్ కార్యాలయంలో కీర్తిశేషులు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను తహసిల్దార్ బి వనజ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తహసిల్దార్ బి వనజ నాయక్ మాట్లాడుతూ ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణకే ఒక దిక్సూచి జయశంకర్ ఆశయాలను అందరం కొనసాగించాలని పిలుపునిచ్చా రు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు జిపిఓలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్టు సల్ల ఆశన్నకు తుది వీడ్కోలు




**జుక్కల్ ఆర్సి / (తెలంగాణ పత్రిక) ఆగస్టు 06**

బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషి, సీనియర్ జర్నలిస్టు సల్ల ఆశన్న అంత్యక్రియల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ దాఫెదర్ రాజు పాల్గొని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆశన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన వారు, వారి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, గంగారెడ్డి, నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు వాజిద్ అలీ, నరసింహారెడ్డి, విట్టల్ రెడ్డి, మనోహర్, రమేష్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, వెంకటేశ్వర్లు, రాజు, విజయ్, గజ్జల వెంకట రాములు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని సల్ల ఆశన్నకు తుది నివాళులు అర్పించారు.

## ఓదెల- కొలనూరు రోడ్డు 5 రోజుల పాటు బందు

**-రవి తేజ ఎ ఈ ఈ**



**ఓదెల ఆగస్టు 06 తెలంగాణ పత్రిక**

ఓదెల-కొలనూరు రోడ్డు నేటి నుండి 5రోజుల పాటు తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు నీటి పారుదల శాఖ అధికారి ఎ ఈ రవితేజ పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రం సమీపంలో గల ఎస్సారెస్పీ ఆయకట్టు కాలువ ఓ టి ర్ 45 మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు, రైతులు సహకరించాలని ఆయన ఈ మేరకు కోరారు. పనులు పూర్తి అయ్యేదాక సుమారు ఈ నెల 17 వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.



# గ్రామ అభివృద్ధికి సహకరించాలి సర్పంచ్ సతీష్

**ఓదెల ఆగస్టు 06తెలంగాణ పత్రిక:**

ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు ఈ సందర్భంగా వాడి వేడి చర్చ మండల అభివృద్ధిపై జరిగింది ఈ తరుణంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్. పలు అభివృద్ధి సమస్యలను లేవనెత్తారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్.కనకి రెడ్డి మాట్లాడుతూ ఓదెల మండలం మండల కేంద్రం గా నూతన హంగులతో అభివృద్ధి చెందుతున్న తరుణం లో మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టుమార్టర్ చేసే విధంగా హెల్త్ సెంటర్ ను అప్ గ్రేడ్ చెయ్యాలి అని అదేవిధంగా మండల కేంద్రంలో మూడు గుంటల స్థలం ఆయుర్వేద హాస్పిటల్ కి కేటాయించి ఆయుర్వేదిక్ ఆసుపత్రి నిర్మించుకునేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఓదెల గ్రామ పంచాయతీ ఆవరణలో యువతకు డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలి అని అలాగే గ్రామంలో విద్యుత్ స్తంభాలు నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలి అని అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ మరమ్మతులు చేసుకొని బస్ స్టాండ్ వినియోగం లోకి తీసుకోవాలి అని గ్రామ అభివృద్ధిలో భాగంగా మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని కోరారు దీనికి ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించి ఓదెల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మండల కేంద్రాన్ని అన్ని రకాల సదుపాయాలతో సమకూర్చుకొందామని హామీ ఇచ్చారు.

# సీనియర్ జర్నలిస్టు సల్ల ఆశన్నకు ఏలే మల్లికార్జున్ నివాళి



**జుక్కల్ ఆర్సి / (తెలంగాణ పత్రిక), ఆగస్టు 06:**

నిజాంసాగర్ మండల ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ స్వర్గీయ సల్ల ఆశన్న అకాల మరణం పట్ల కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన సల్ల ఆశన్న అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన, పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చివరి యాత్రలో పాల్గొని సల్ల ఆశన్నకు తుది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆశన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలే లక్ష్యం

**-లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్‌ను ప్రకటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**




**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :**

విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు, సేవాభావాన్ని పెంపొందించే కార్యక్రమాలు భావి పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యతలు, నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని దేశానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించిన ఆమె, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి దోహదపడే ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పట్టణ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 6**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లు గారి పద్మ పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ప్రజల అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారని, చిన్న వయస్సులోనే ఆయన తిరుగుబాటు భావనను ప్రదర్శించారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ శంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధి, ప్రజాసేవ, కర్తవ్య నిర్వహణలో ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి



ప్రతీకగా నిలిచిన జయశంకర్ భావితరాలకు స్ఫూర్తి దాయకులని అన్నారు ప్రొఫెసర్ జయశంకర్ విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, తెలంగాణ సిద్ధాంతకర్తగా సమాజంపై చెరగని ముద్ర వేసిన మహనీయుడని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన అందించిన మేధోసహకారం, దూరదృష్టి, నిరంతర కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన బోధించిన విలువలు, నైతికత,



సామాజిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ప్రజా సంక్షేమం సమాజాభివృద్ధికి అంకితభావంతో పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. తెలంగాణ ప్రగతికి ఆయన ఆశయాల సాధన దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వినిల్ రెడ్డి వార్డు సభ్యుల తో పాటు ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి





**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్ర వారం నిర్వహించిన కార్య క్రమంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో ఉద్యమ స్ఫూర్తిని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేస్తూ, తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో చైతన్యంగా మలచడంలో ఆయన కీలక పాత్ర పోషిం చారన్నారు. సమాజం పట్ల నిబద్ధతతో అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని, ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక:**

జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు, ఆయిల్ పామ్ మొక్కల సరఫరా, నాటే ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రి-యునిక్ కంపెనీ, డ్రిప్ కంపెనీల ప్రతినిధులతో ఆయిల్ పామ్ సాగు పురోగతి, లక్ష్య సాధనపై కలెక్టర్ సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అధికారి లక్ష్య సాధనను బాధ్యతగా తీసుకుని క్షేత్రస్థాయిలో రైతులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు లభించే ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, మార్గదర్శకాలు సకాలంలో అందేలా ఉద్యానవన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే డ్రిప్ ఏర్పాటు, మొక్కల సరఫరా, నాటే ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత కంపెనీల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి ఆర్. శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. ఏంజెలా ఆల్ఫ్రేడ్

**-నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఏబీ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డీఎంఅండ్ హెచ్ఓ) డాక్టర్ జి. ఏంజెలా ఆల్ఫ్రెడ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు నాణ్యంగా, సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు, రోగుల నమోదు, ఔషధాల నిల్వలు, ప్రయోగశాల సేవలు, గర్భిణీలకు అందిస్తున్న సేవలు, టీకాల కార్యక్రమం, పారిశుద్ధ్యం, సిబ్బంది హాజరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలి



ంచారు. అందుబాటులో ఉన్న అన్ని వైద్య సేవలను ప్రజలకు నాణ్యంగా, సమయానికి అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. రోగులతో నేరు గా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంచా లని, ఆసుపత్రి పరిసరాలను పరి శుభ్రంగా నిర్వహించాలని, ప్రతి రోగికి మర్యాదపూర్వకం గా సేవలు అందించాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమ లులో నిర్లక్ష్యం లేకు ండా పనిచేయాలని, అధిక రక్తపోటు, మధు మేహం వంటి అసంక్ర మిత వ్యాధుల స్క్రీనిం గ్‌ను వేగవంతం చేయాలని, గర్భిణీలు, బాలిం తలు, చిన్నారులకు అందించే సేవలను మరింత మెరుగుపరచాలని సూచిం చారు.ఈ తనిఖీలో వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి, వైద్య సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఉమేష్‌కు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని మనువాడ గ్రామానికి చెందిన అవనిగంటి ఉమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.కుటుంబ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 50,000 విలువైన చెక్కును గురువారం ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం స్వయంగా అవనిగంటి



ఉమేష్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, ఉమేష్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.సహాయం



అందుకున్న అవనిగంటి ఉమేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే సేవలను గ్రామస్థులు, స్థానిక నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన సుధీన్ యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, వన్నెల రమణారెడ్డి, జోగ్గ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్న సునీల్ కుమార్‌కు రూ.7.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణ పరిధిలోని ముష్టిపల్లికి చెందిన జడల సునీల్ కుమార్ పార్కిన్సన్స్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై అత్యవసర వైద్య చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.సునీల్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న విప్ ఆది శ్రీనివాస్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.7,50,000 విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను తక్షణమే మంజూరు చేయించారు.ఈ సందర్భంగా బాధితుడు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితాన్ని గడపాలని ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి రూ.7.50 లక్షల ఎల్ఓసీ మంజూరు కావడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో వెంటనే స్పందిస్తూ సహాయం అందిస్తున్న ఆయన సేవలను స్థానికులు అభినందించారు.

## ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి గ్రామంలో గురువారం కరపత్రాలను విడుదల చేసి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, శ్రామిక వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, రోజువారీ కూలిని రూ.600కు పెంచాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న "వికసిత్ భారత్ గ్రామ్ జీ" విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2005లో వామపక్షాల పోరాట ఫలితంగా అమలులోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తాయని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్‌తో పాటు వరదవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ ఉచిత కోచింగ్‌తో కోర్టు ఉద్యోగాలు సాధించిన ముగ్గురు అభ్యర్థులకు సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక




బీసీ స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ పొందిన అభ్యర్థులు ఇటీవల విడుదలైన కోర్టు ఉద్యోగాల ఫలితాల్లో విజయం సాధించడంతో వారిని బీసీ స్టడీ సర్కిల్ అధికారులు ఘనంగా సన్మానించి అభినందించారు. కోర్టు ఉద్యోగాలు సాధించిన కొత్తకొండ కావ్యశ్రీ, లింగంపెల్లి మానస, గసికంటి ప్రత్యూషలను బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, సిబ్బంది శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి మాట్లాడుతూ, ఉద్యోగం సాధించడం మొదటి విజయమేనని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఇంతటితో ఆగకుండా మరింత ఉన్నత ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలోని నిరుద్యోగ యువత బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందిస్తున్న గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, పోలీస్ ఉద్యోగాల కోసం నిర్వహిస్తున్న 125 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్సు, అలాగే హైదరాబాద్‌లో అందిస్తున్న సివిల్స్ ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ హరీష్, సురేష్, కిరణ్మయి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు

కొత్తగూడెం, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి 92వ జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, యువత జయశంకర్ చూపిన మార్గంలో నడిచి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెళ్ళ శంకర్, జిల్లా కార్యదర్శి భూపతి శ్రీనివాస్, మున్నాభాయ్, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించాలి

-"సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో సిఐ సంతోష్

ఆత్మకూర్, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక): హౌస్



విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూనే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూర్ ఎస్‌హెచ్‌ఓ సూచించారు. గురువారం మండలంలోని అక్కంపేట జడ్పీ హైస్కూల్‌లో ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "సురక్షా కా తిరంగా" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల రకాలు, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షించుకునే మార్గాలు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వివరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొనగా, మొత్తం 90 మంది విద్యార్థులు హాజరై సైబర్ భద్రతపై అవగాహన పొందారు.

## ఆక్రమణల తొలగింపు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 6:



జగిత్యాల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేందుకు మున్సిపల్ అధికారులు కీలక చర్యలు చేపట్టారు.పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి రోడ్డు వరకు రహదారిపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్లపై ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలు, వ్యాపార విస్తరణలు, పాదచారుల మార్గాలను ఆక్రమించిన వస్తువులను తొలగించారు. రహదారి పూర్తిగా అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ రద్దీ తగ్గి, వాహనదారులు మరియు పాదచారులు సులభంగా ప్రయాణించే అవకాశం ఏర్పడింది. అధికారులు మాట్లాడుతూ, పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రహదారి భద్రత మరియు ప్రజల సౌకర్యం కోసం ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా రహదారులను ఆక్రమించకుండా సహకరించాలని, నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక:

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పేర్కొన్నారు. ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ప్రపంచానికి చాటిచెప్పి, ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యవంతులను చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే తన జీవిత లక్ష్యంగా భావించి చివరి వరకు ఉద్యమానికి అంకితభావంతో సేవలందించారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ మొగిలి, ఆర్ఐలు సురేష్, రమేష్, ఏఓ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, కార్యాలయ సూపరింటెండెంట్లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగిరిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

-విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో-



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 6:

కోటగిరి మండల కేంద్రంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర కీలకమైనదని బిఆర్ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్ అన్నారు. విశ్వకర్మ సమాజానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ భావితరాలకు ఆదర్శం అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేయడంతో పాటు రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఆయన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు గగన్ నజీర్ ఉమాకాంత్ గంగా ప్రసాద్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కప్ప సంతోష్ విశ్వకర్మ సంఘం పెద్దలు గంగాధర్ వడ్ల శ్యాంసుందర్ వేణు రాజు రాములు లక్ష్మణ్ గజేందర్ కమ్మరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినిపల్లిలో ఘనంగా ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం ఉద్యమించి, తెలంగాణ ప్రజల హక్కులు, భాష, యాస పరిరక్షణ కోసం విశేష కృషి చేసిన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొనియాడారు.ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బోయినిపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగం, కృషి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తిగా ఆయనను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కనపల్లి కరుణాకర్, కన్నం సాగర్, మల్లారావు చెందు, బోయిని రాజు, మడిశెట్టి గంగయ్య తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధన కృషి చేయాలి

**-సార్ సేవలు చిరస్మరణీయం-**




**తానూర్:06ఆగస్టు(తెలంగాణ పత్రిక):**
ఆచార్య జయశంకర్ జయంతి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో,గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి చేయాలని వాగ్దేవి విద్యానికేతన్ హైస్కూల్ డైరెక్టర్ అరవింద్ రెడ్డి సూచించారు. వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాలలో గురువారం జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ప్రిన్సిపల్ ఉషాకిరణ్మయి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం చేసిన కృషి, ఆయన ఆశయాలు, సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని ఆయన నమ్మకం అని, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అవినాష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

**-నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**

**-రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**



**ఆత్మకూర్, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆత్మకూరులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. జయశంకర్ సార్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండి బాబుమియా (చిరు), ప్రధాన కార్యదర్శి దొంక దువ్వ రాజన్నతో పాటు ఫోరం నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# రేపాక గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



**ఇల్లంతకుంట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక :**
ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 1 లో "తల్లిపాల వారోత్సవాలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాత మల్లేశం మాట్లాడుతూ, "తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమైన తొలి అడుగు. శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు, బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయి" అని అన్నారు.తల్లిపాలను ప్రోత్సహిద్దాం, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడదాం. ఆరోగ్యకరమైన తరాన్ని నిర్మిద్దాం. ప్రతి తల్లికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, అంగన్వాడీ టీచర్లు హంసలీల, అంజలి, ఏ ఈ ఎన్ ఎం జయ, ఆశ వర్కర్లు పద్మ, సి.వి. స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# టి.ఆర్.పి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా గుడ్ల తిరుపతి నియామకం

**జగిత్యాల, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా గుడ్ల తిరుపతి ని రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ నియమించగా టీఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నియామకం పత్రాన్ని పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా యువజన కమిటీలను నియమించాలని పార్టీకి అంకితం భావంతో పని చేయాలనీ సూచించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ పార్టీ భలోపేతానికి కృషి చేస్తూ ప్రతి కార్యకర్తను కలుపుకోనిపోతు పార్టీకి సేవలాందిస్తానని తెలిపారు.

# గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన హరిపురం సర్పంచ్

**ఓదెల ఆగస్టు 06 తెలంగాణ పత్రిక**
గురువారం జరిగిన ఓదెల మండల సర్వసభ్య సమావేశంలో హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ హరిపురం గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని అభివృద్ధికి సంబంధించిన పలు కీలక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ నాగరాజు మాట్లాడుతూ హరిపురం నుండి కొలనూరు వెళ్లే మార్గమధ్యంలోని నాగులకుంట వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున అక్కడ కల్వర్టు నిర్మించాలని కోరారు. అదేవిధంగా బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఇందుకోసం, సుల్తానాబాద్ నుండి వయా హరిపురం మీదుగా ఓదెల నుండి జమ్మికుంట వరకు ఆర్టీసి



బస్సు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. హరిపురం గ్రామ నూతన గ్రామపంచాయతీ భవనం మరియు మహిళా సంఘం భవనాలకు ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గీత కార్మికుల కాలనీ నీటి సమస్యలు తీర్చడానికి వాటర్ ట్యాంక్ నిర్మాణం కి మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లకు కరెంటు పోల్స్ మరియు గ్రామంలోని ఇబ్బందికరంగా ఉన్న 11 కె.వి కరెంట్ లైన్ ఊరు బయట నుంచి వేయాలని కోరారు. ఇంకా, హరిపురం ప్రభుత్వ పాఠశాలకు మిగిలిన ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు, యాదవ సంఘం భవన నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి స్పందిస్తూ ఈ సమస్యలన్నింటినీ పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తెలిపారు.

# ఫీజుల బకాయిపై బిజెపి సంతకాల సేకరణ

**-బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 6:**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ "పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాల్సిన బాధ్యతను గాలికొదిలేసి, ఫీజు రీయింబర్స్మెంట్ 15000 వేల కోట్లలో బకాయిలను పెండింగ్ పెట్టి 40 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వానికి రోజులు పడ్డాయని ఫీజుల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల కన్నీళ్లకు, పాలకుల పతనానికి ఎంతో సమయం లేదని సంతకాల సంతకాల సేకరణ తో పాటు 8239523 455 నెంబర్ కు విద్యార్థినీ విద్యార్థులతో మిస్డ్ కాల్ తో సపోర్ట్ చేయాలని కోరుతూ విద్యార్థుల పక్షాన భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఈ 'ఫీజుల బకాయి దీక్షా లడాయి' కేవలం ఒక ఆందోళన కాదు, ఈ ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు – నిధుల లేవా? పాలకులకు చిత్తశుద్ధి లేదా ?: ప్రజా పాలన పేరుతో ఆడంబరాలకు, పనికిరాని ప్రచారాలకు, కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి వేల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వానికి... పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల ఫీజులు కట్టడానికి మాత్రం ఖజానా ఖాళీ



అయిందా? ఇది ముమ్మాటికీ ప్రభుత్వ చేతకానితనమే సర్టిఫికెట్లు ఇవ్వక విద్యార్థులు ఆవేదనను చెందుతున్నారని బిజెపి నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపేస్తున్నాయి. దీంతో ఉద్యోగాలు రాక, పైచదువులకు వెళ్లలేక యువత పడుతున్న క్షోభ ఈ ప్రభుత్వానికి ఎందుకు పట్టడం లేదు? మీ నిర్లక్ష్యం వల్ల ఎంతమంది భవిష్యత్తు అంధకారంలో మగ్గిపోవాలో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ లడాయి – ఆగని పోరాటమని ఫీజు బకాయిల సాధన కోసం బీజేపీ చేపట్టిన ఈ పోరాటం వీధుల్లోనే కాదు, అసెంబ్లీలోనూ, ప్రతి గడపలోనూ ప్రతిధ్వనిస్తుంది. బకాయిలు చెల్లించే వరకు ఏ ఒక్క బీజేపీ కార్యకర్తా విశ్రమించాదని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ఆఖరి హెచ్చరిక వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను ప్రతి పైసాతో సహా విడుదల చేయాలి. లేనిపక్షంలో, బీజేపీ




శ్రేణులు లక్షలాది మంది విద్యార్థులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలను స్తంభింపజేస్తాయి. యువత ఆగ్రహ జ్వాలల్లో ఈ ప్రభుత్వ అహంకారం మాడిమసైపోవడం ఖాయం పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు పర్శ గౌడ్ సర్వోత్తమ్ నాగరాజుగౌడ్ నర్సింలు దేవేందర్ నాయక్ రమేష్ దేవేందర్ యాదవ్ సురేందర్ నాయకులు పాల్గొన్నారు

# తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి పునాది

**-సర్పంచ్ బల్ధ మల్లేశం**

**నంగునూరు, ఆగస్టు 6(తెలంగాణ పత్రిక):**
తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి పునాదని ఖానాపూర్ సర్పంచి బల్ధ మల్లేశం అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో తల్లి పాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బల్ధ మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, నవజాత శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు అవసరమన్నారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువుకు




అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి లభిస్తాయని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలనే అందించాలని, ఆ తర్వాత రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలను కొనసాగిస్తూ తగిన అనుబంధ ఆహారాన్ని ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అవి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఘనపురం రమేష్, అంగన్వాడీ టీచర్ రేణుక, వార్డు సభ్యులు ఉడుత అనిత రమేష్, ఘనపురం ఎల్లం, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు విజేతలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందనలు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 6:**
ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే కటా ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన కుత్బుల్లాపూర్కు చెందిన ఫైటర్స్ షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు మాస్టర్ కాసర్ల కార్తీక్, మాస్టర్ సోనియాలను బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందించారు. క్రీడారంగంలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం నియోజకవర్గానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ఏడాది ఏప్రిల్ 26న నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద 'లార్జెస్ట్ కరాటే కటా డెమోనిస్ట్రేషన్' కార్యక్రమంలో కుత్బుల్లా పూర్ నియోజకవర్గంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన ఫైటర్స్ షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థా పకులు మాస్టర్ కాసర్ల కార్తీక్, మాస్టర్ సోనియా పాల్గొన్నారు. వేలాది మంది కరాటే క్రీడాకారులతో కలిసి 25 నిమిషాల పాటు నిరంతరాయంగా కటా ప్రదర్శన ఇవ్వడంతో ఈ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఈ ఘనతలో భాగస్వాములైన కార్తీక్, సోనియా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. గిన్నిస్ రికార్డు సాధించిన అనంతరం గురువారం కుత్బుల్లాపూర్లోని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నివాసంలో మాస్టర్ కాసర్ల కార్తీక్, మాస్టర్ సోనియా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ వేదికపై ప్రతిభ చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. యువత క్రీడలను కెరీర్గా ఎంచుకుని క్రమశిక్షణతో శ్రమిస్తే ప్రపంచస్థాయిలో విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. యువ క్రీడాకారులకు ఇలాంటి విజయాలు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మ య్య నేతతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

# తెలంగాణ సాయి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 6:** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తెలంగాణ సాయి జన్మదిన వేడుకలు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125వ డివిజన్ గాజులరామారం పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. గాజులరామారం డివిజన్‌లోని మల్లారెడ్డి నగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తెలంగాణ సాయి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలంగాణ సాయితో కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి తెలంగాణ సాయి అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సేవలో మరింత చురుకుగా పాల్గొంటూ సమాజానికి సేవలందించాలని, ప్రజల ఆదరణతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. తెలంగాణ సాయి కూడా తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, నవాబ్ భాయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోచంపల్లిలో రూ.82 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 6:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్లు, సీసీ రోడ్లు, యూజీడీ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. పోచంపల్లి గ్రామంలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎంసీ (జవీజ) నిధుల నుంచి రూ.82 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మంజూరైన నిధులతో సురక్ష గ్రీన్ మెడోస్ రోడ్డు అభివృద్ధికి రూ.20 లక్షలు, గాయత్రీ ఇండస్ట్రీస్--66 నుంచి హోలీ చైల్డ్ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, మేడ్చల్ రోడ్ నుంచి గాయత్రీ నగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.32 లక్షలు, భూగర్భ మురుగు కాలువ (యూజీడీ) పనులకు రూ.15 లక్షలు వెచ్చించనున్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ దశలవారీగా అవసరమైన పనులన్నీ చేపడతామని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మైసిగారి శ్రీనివాస్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ రామగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకుడు సదానంద్, కాలనీ నాయకులు కిషన్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు

**-సురక్షిత డిజిటల్ వినియోగానికి ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు**



**పాపన్నపేట , ఆగస్టు 06:(తెలంగాణ పత్రిక)** సైబర్ నేరాల పట్ల విద్యార్థుల్లో అప్రమత్తత పెంపొందించి, సురక్షిత డిజిటల్ వినియోగంపై అవగాహన కల్పించే లక్ష్యంతో గురువారం మండల కేంద్రమైన పాపన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "సురక్షా కాతిరంగా--2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించి, ఆన్‌లైన్ మోసాల బారినపడకుండాతీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఓటిపి పాస్ వర్డ్, ఏటీఎం పిన్, సివివి ,వంటి గోప్యమైన బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ చెప్పబోమని,అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను నమ్మబోమని, సైబర్ నేరాలపట్లఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని, కుటుంబసభ్యులు,స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తామని" ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ఆర్థిక నష్టానికి దారితీస్తుందని హెచ్చరించారు.అపరిచితుల మాటలు నమ్మి వ్యక్తిగత వివరాలు,బ్యాంకుసమాచారం పంచుకోవద్దని, ఎలాంటి అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు "సురక్షా కాతిరంగా--2026" కరపత్రాలను పంపిణీ చేసి, అందులో పొందుపరిచిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించి, తాను అప్రమత్తంగా ఉండటంతో పాటు తన కుటుంబ సభ్యులను కూడా చైతన్య వంతులను చేయాలని పోలీసులు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయులు నాగరాజు, ప్రవీణ్, యాదయ్య, కృష్ణకాంత్, నర్సింలు, లింగప్ప, మహిమూద్, రియాజ్, విద్యార్థిని విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలు గద్దె దిగాలి: సీపీఐ



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 6:** ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు అధికారంలో కొనసాగే నైతిక హక్కును కోల్పోతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సీపీఐ దేశవ్యాప్త ప్రచార యాత్రలను గురువారం కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్టలో ప్రారం భించారు. భారతదేశ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొ ంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, ప్రభుత్వ మార్పు అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త ప్రచార యాత్రలను జగద్గిరిగుట్టలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏసు రత్నం మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో ఇంధన ధరలను తగ్గించకపోవడంతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచి నిరుద్యోగ సమస్యను మరింత పెంచిందని ఆరోపించారు. ప్రజా సమస్య లపై ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా చిత్రీకరిం చడం తప్ప ప్రజలకు అవసరమైన సంక్షేమ చర్యలు చేపట్టడం లేదన్నారు. ప్రజలు ఎదుర్కొం టున్న అసలు సమస్యలను పక్కదారి పట్టించేందుకు మతం, దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శి ంచారు. ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు జమ చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చలేదని, పన్నుల రూపంలో ప్రజలపై అదనపు భారం మోపిందని ఆరోపించారు. దేశ అప్పులు భారీగా పెరగడానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని, ప్రభుత్వ విధానాల వల్ల కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకే లాభం చేకూరిందని విమర్శించారు. దేశంలో ప్రజా అనుకూల పాలన రావాలంటే ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని, సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించే "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. జగద్గిరిగుట్టలోని సీపీఐ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రచార యాత్ర దేవమ్మ బస్తీ, బీరప్ప నగర్ ప్రాంతాల్లో కొనసాగి ముగిసింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన నాయకులు కీర్తి, శ్రీకాంత్, వంశీ, సీపీఐ నాయకులు నరసయ్య, బక్కరి మల్లేష్, శ్రీనివాస్ చారి, నగేష్ చారి, బాల నర్సయ్య, సాగర్, దీప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో డాగ్ స్క్వాడ్ తో పోలీసుల విస్తృత తనిఖీలు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 6** జగిత్యాల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మల్యాల సిఐ రాజ్ కుమార్,ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ తో విస్తృత తనిఖీలు నిర్వహించారు.శాంతి భద్రతలు, రోజు వారీ తనిఖీలలో భాగంగా ఈ విస్తృత తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై ఆరా తీశారు.కాలనీలోకి ఎవరైనా వ్యక్తులు కొత్తగా వచ్చినట్లయితే వారి సమాచారం తమకు తెలియజేయాలని ఈ సందర్భంగా కాలనీవాసులకు పోలీసులు తెలియజేశారు.ఈ సందర్బంగా మల్యాల సీఐ మాట్లాడుతూ కాలనీలో తాత్కాలికంగా ఒక ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి,పోలీసులను భద్రత కోసం నియమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లారం స్వామి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం సీపీ రమేష్



**తెలంగాణ పత్రిక, హైదరాబాద్, ఆగస్టు 6:** తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ (ఐపీఎస్) అన్నారు. ఆయన జయంతి సందర్భంగా గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, ఆయన సిద్ధాంతాలు, ప్రజల పట్ల ఉన్న అంకితభావం భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి రెయిన్‌కోట్ల పంపిణీ



**ఇల్లంతకుంట, ఆగస్టు 6, తెలంగాణ పత్రిక** వర్షాకాలంలోనూ ప్రజాసేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి ఇల్లంతకుంట సర్పంచ్ ఎం.రాజు రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వర్షం, వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా గ్రామ పారిశుధ్యం, ప్రజా సేవలను కార్మికులు నిరంతరం అందిస్తున్నారని కొనియాడారు. వారి ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకునే రెయిన్‌కోట్ల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అమూల్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ ప్రముఖులు ఒగ్గు రమేష్, రాములు, సలీం, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షులుగా పోతేదారి మహిపాల్**

**-యువజన సంఘం అధ్యక్షులుగా నాయికోటి శ్రీనివాస్**

పాపన్నపేట, ఆగస్టు 06:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులు గా పోతే దారి మహిపాల్ ను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా సుంకరి కృష్ణ, కోశాధికారిగా టప్ప రాములు, ఉపాధ్యక్షులుగా ఆకుల రంగంపేట శ్రీనివాస్, సుంకరి హరీష్, కార్యవర్గ సభ్యులుగా ఆకుల శ్రీనివాస్, సుధాకర్, పోతేదారి మల్లన్న, దుర్గాప్రసాద్, దోసని పెద్ద సంగన్న, సుంకరి కిష్టయ్యలను ఎన్నుకున్నారు. దీంతోపాటు యువజన సంఘాన్ని సైతం ఏకగ్రీవంగా ఎన్నుకోగా.. అధ్యక్షులుగా నాయికోటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల అభిరామ్, ఉపాధ్యక్షులుగా సుంకరి సతీష్, అజయ్, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, అనిల్ కుమార్, నితిన్, టప్ప కృష్ణ, రమేష్, దుర్గాప్రసాద్, ఆకాష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



కామారెడ్డి ,ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :

రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపూర్ పాఠశాల కు గురువారం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. సుధాకర్, ఫార్మసీ ఆఫీసర్ డా. రంజిత్ కుమార్, ఏఎన్ఎం విజయలక్ష్మి పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులందరికి కార్డు కూడా చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకొన్నారని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాలు శ్రీనివాసులు శర్మ సార్ తెలిపారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ,ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ నెలవారి తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా గోదాంలో అమలవుతున్న భద్రతా ఏర్పాట్లు, ద్వంద్వ తాళాల విధానం, సీసీటీవీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాల అందుబాటు, సందర్శకుల నమోదు పుస్తకం, భద్రతా రిజిస్టర్ల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈవీఎం గోదాంలో అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. గోదాంలో 24 గంటల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ తనిఖీలోఅదనపు కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. సంబంధిత ఎన్నికల శాఖ అధికారులు, గోదాం ఇన్‌చార్జి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో





తానూర్:06ఆగస్టు (తెలంగాణ పత్రిక)

మండలంలోని బెంబేర గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో శ్రీధర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లను గ్రామంలో వంద శాతం పూర్తి అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన నిరుపేదలకు విడతలవారీగా ఇళ్ల ను నిర్మించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారంగా ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ పంట పొలాల్లో ఫామ్ ఫండ్, నిర్మాణాల కు రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట గదిలో స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో భోజనాన్ని చేసి రోజువారీగా అందిస్తున్న మెనూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలు,విద్యార్థుల హాజరు పట్టిక, భోజన మెనూ వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట.. సర్పంచ్ చుక్కబొట్ల జ్యోతి లక్ష్మణ్, కార్యదర్శి జయశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ,నిరాడంబర జీవనానికి ఆదర్శం ప్రొఫెసర్ జయశంకర్

**-టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు**

కామారెడ్డి ,ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆరోజు శ్రీనివాస్ సూచనల మేరకు జయశంకర్ సార్ వారసత్వం – నేటి తరం బాధ్యత అనే అంశంపై వ్యాసరచన కార్యక్రమాన్ని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించి గ్రామస్థాయిలో వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని,నిజాయితీ,నిరాడంబర జీవితానికి ఆదర్శం



అని అన్నారు.తెలంగాణ సమస్యల పైన విద్యార్థులు ప్రశ్నించడానికి సిద్ధంగా ఉండాలని,తెలంగాణ కోసం అసలు బాసిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుతెరగాలని అన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలను సాధించుకోవడానికి అవసరమైతే ఉద్యమ బాట పట్టడానికి సిద్ధం అవ్వాలని అన్నారు.సిరి చందన(ప్రథమ బహుమతి)విజన్ జూనియర్ కాలేజ్,పర్వాన (ద్వితీయ బహుమతి) సాందీపని డిగ్రీ కాలేజ్,జీవిత(తృతీయ బహుమతి),కన్సోలేషన్ బహుమతులు శ్రీలిక,దీర్ఘలకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న,విజన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్,సీనియర్ అధ్యాపకులు విజయ రామరాజు,టాస్క్ సభ్యులు కొంక దేవేందర్, కిషన్, బీమగౌడ్,ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం

**-ప్రతి తల్లి తల్లిపాలను తప్పనిసరిగా అందించాలి**

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ,ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహిళాభివృద్ధి, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం, అలాగే "బేటీ బచావో -- బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా బేబీ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నవజాత శిశువుకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని తెలిపారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. తల్లులు మొదటి ఆరు



నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, డబ్బా పాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని సూచించారు. ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్లను బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలో మరింత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చిన తల్లులకు జిల్లా కలెక్టర్ బేబీ కిట్లను పంపిణీ చేశారు. ఆడబిడ్డ పుట్టుకను కుటుంబాలు ఆనందంగా స్వాగతిస్తూ, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లాలో ఈ తరహా బేబీ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ యన్ వై గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్, కామారెడ్డి ప్రాజెక్టు ఇన్‌చార్జి సీడీపీవో కవిత, తహసీల్దార్ శ్వేత, వైద్యాధికారి డాక్టర్ కాశీ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, గ్రామ సర్పంచ్ మల్లవ్వ, జిల్లా మహిళా సాధికారత సిబ్బంది, పోషణ్ అభియాన్ సమన్వయకర్త, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి, ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం నిరంతర పోరాటం చేసిన గొప్ప మేధావి, విద్యావేత్త, ఉద్యమకారుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సమాజ అభివృద్ధి, విద్యా వికాసం, సామాజిక న్యాయం, ప్రాంతీయ సమానత్వం కోసం ఆచార్య జయశంకర్ చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి ప్రజల ఆకాంక్షల సాధనకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత



వ్యక్తిత్వమని కొనియాడారు. ఆచార్య జయశంకర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, బిసి వెల్ఫేర్ నరసయ్య. టీఎన్జీవో అధ్యక్షుడు నారాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఫిజియో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి. సెక్రటరీ సాయి రెడ్డి. జిల్లా అధికారులు, వివిధ శాఖల అధిపతులు కలెక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలే ఆరోగ్యకర సమాజానికి పునాది

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ,ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని ఎంద్రియాల్ గ్రామంలో ప్లాస్టిక్ రహిత గ్రామాల ఏర్పాటులో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి, ప్రతి ఇంటికి జ్యూట్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల సారాన్ని దెబ్బతీయడంతో పాటు నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని తెలిపారు. పశువులు ప్లాస్టిక్‌ను తినడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని, ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల వెలువడే విషపూరిత వాయువులు ప్రజల ఆరోగ్యంపై



తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం కారణంగా కాలువలు మూసుకుపోయి పారిశుధ్య సమస్యలు, దోమల వ్యాప్తి, వివిధ వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. జ్యూట్ సంచుల వినియోగం పర్యావరణ హితమని, ఇవి పునర్వినియోగానికి అనుకూలంగా ఉండటంతో పాటు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని తెలిపారు. ప్రతి కుటుంబం మార్కెట్‌కు వెళ్లేటప్పుడు జ్యూట్ సంచులను తప్పనిసరిగా వినియోగించి, ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ సంచులకు పూర్తిగా స్వస్తి పలకాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, తమ ఇల్లు, గ్రామం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన గ్రామాల్లో విజయవంతంగా అమలు చేసి, అనంతరం జిల్లాలోని ఇతర గ్రామాలకు విస్తరించేలా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థలు కలెక్టర్ గిరి. ఎంపీడీవో. తహసిల్దార్. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాకవి గద్దర్ 3వ .వర్ధంతి వేడుకలు

**-సోంపూర్ పోచిరాం ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 6:

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాన్సువాడ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇన్చార్జి సోంపుర్ పోచీరశీ మాదిగ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాయుద్ధనౌక ప్రజా గాయకుడు ప్రజా కవి గద్దర్ 3వ. వర్ధంతి ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోచిరాం మాట్లాడుతూ-తన కాలుకు గజ్జ కట్టి ఆటపాట ద్వారా తెలంగాణ ప్రజలను ఏకతాటిపైకి తేవడం



కొరకు గద్దర్ రాసిన పాట పాడిన పాట "పొడుస్తున్న పొద్దు మీద ఏకమైన కాలమా వీర తెలంగాణ మా" అనే పాట ద్వారా తెలంగాణ ప్రజలను ఉత్తేజపరిచి తెలంగాణ రావడానికి కృషి చేసిన ప్రజా గాయకుడు గద్దర్ అని కొనియాడారు. ప్రజా యుద్ధనౌకగా తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా బడుగు బలహీన వర్గాల పక్షాన వారి పాటలను సమాజంలో తెలిసే విధంగా, సామాజిక న్యాయం కొరకు ఆయన ఉద్యమ ప్రభావంతో యావత్తు తెలంగాణ సమాజమే ఏకమై ఆయన పాట తెలంగాణకు మలి దశ పోరాటంలో గద్దర్ పాత్ర మరువలేనిది అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కోటగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పేగు లాలయ్య మాదిగ ,కన్నం శ్రీనివాస్ అశోక్ లాలయ్య బోర్ర సాయిలు కన్నం నితిన్ మాదిగ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూహెచ్ కళాశాలలో 'ట్రైన్ ది ట్రైనర్స్' రోబోటిక్స్ వర్క్‌షాప్ విజయవంతం




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్‌టీయూహెచ్ కళాశాలలో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్ఐఏ) ఆధ్వర్యంలో, ఏఎండీ సహకారంతో నిర్వహించిన 'ట్రైన్ ది ట్రైనర్స్' (టీటీటీ) వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించనున్న రోబోటిక్స్ శిక్షణా కార్యక్రమాలకు ట్రైనర్లుగా కళాశాల విద్యార్థులను సిద్ధం చేయడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.ఈ శిక్షణలో మొత్తం 186 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 96 మంది బాలికలు, 90 మంది బాలురు ఉన్నారు. రోబోటిక్స్ ప్రాథమిక అంశాలు, ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, మోటార్లు, సర్క్యూట్ నిర్మాణం, రోబోటిక్ భాగాల వినియోగం, శిక్షణా విధానాలు, తరగతి నిర్వహణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ప్రాక్టికల్ డెమోలు నిర్వహించే పద్ధతులపై సమగ్ర శిక్షణ అందించారు.వర్క్‌షాప్‌లో భాగంగా విద్యార్థులు స్వయంగా వివిధ రోబోటిక్స్ ప్రాజెక్టులను రూపొందించి ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమర్థవంతంగా బోధించే పద్ధతులపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ శిక్షణ ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, జట్టు సమన్వయం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కూడా మెరుగుపరుచుకున్నారు. వర్క్‌షాప్ ముగింపు సందర్భంగా పాల్గొన్న



విద్యార్థులకు పాల్గొన్నందుకు ధ్రువపత్రాలు అందజేసి, త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించనున్న రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమాల్లో ట్రైనర్లుగా సేవలందించేందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమాజానికి సేవ చేయడంతో పాటు విలువైన శిక్షణా అనుభవాన్ని కూడా పొందనున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఏఎండీ సంస్థకు సోహం అకాడమీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సహాయక సిబ్బంది, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, అంకితభావంతో శిక్షణ అందించిన ఆర్ఐఏ మాస్టర్ ట్రైనర్ల సేవలను నిర్వాహకులు అభినందించారు. సహదేవ్ కొమరగిరి స్థాపించిన సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ. అకాడమీకి చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్ఐఏ) కార్యక్రమం ఇప్పటికే తెలంగాణలోని 33 జిల్లాల్లో 700కు పైగా ప్రభుత్వ పాఠశాలలకు చేరుకుని లక్ష మందికి పైగా విద్యార్థులకు ప్రాయోగిక రోబోటిక్స్ విద్యను అందించింది. అలాగే సోహం లీడర్‌షిప్ ప్రోగ్రామ్, సోహం యోగా, సోహం సుస్వర వంటి పలు కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తోంది.

# కరీంనగర్ జిల్లా నూతన ఎస్.జి.ఎఫ్ కార్యదర్శిగా బన్సీలాల్

తెలంగాణ పత్రిక ఆగస్ట్ 6 కరీంనగర్ జిల్లా ప్రతినిధి

కరీంనగర్ జిల్లా నూతన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా ఎల్ బన్సీలాల్ నియామకమయ్యారు. బుధవారం ఈ మేరకు ఉత్తర్వులను జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఉత్తర్వులను ఆయనకు అందజేశారు. 2026 - 27, 2027 - 28 రెండు సంవత్సరాల పాటు ఎస్జీఎఫ్ కార్యదర్శిగా బన్సీలాల్ పదవి బాధ్యతలను చేపట్టనున్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీ ఉన్నత పాఠశాలలో ఎస్సే ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆయన జిల్లాలో పాఠశాలల క్రీడల అభివృద్ధికి పాటుపడేందుకుగాను పాఠశాల క్రీడలను సమర్థవంతంగా నిర్వహించేందుకుగాను ఈ బాధ్యతలను సీనియార్టీ ప్రకారం అప్పగించారు. రెండు సంవత్సరాల పాటు ఆయన ఎస్జీఎఫ్ కార్యదర్శిగా పదవి బాధ్యతలను నిర్వహించనుండగా గతంలో కార్యదర్శిగా పనిచేసిన బి వేణుగోపాల్ ఎస్సై ఫిజికల్ ఎడ్యుకేషన్ మంకమ్మ తోట పాఠశాలలో తిరిగి దేనికి కావలసిందిగా డీఈవో ఉత్తర్వులను జారీ చేశారు. అలాగే గత ఎజిఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్ అన్ని బాధ్యతలను బన్సీలాలకు అప్పగించవలసిందిగా ఉత్తరంలో పేర్కొన్నారు. నూతన జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శిగా నియామకమైన ఎల్ బన్సీలాలను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్ అంతటి శంకరయ్య, సిహెచ్



శ్రీనివాస్, డి వై ఎస్ ఓ వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్ , వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా నివాళులు




ఇల్లంతకుంట, ఆగస్టు 6, తెలంగాణ పత్రిక :

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్సై సిరిసిల్ల అశోక్, సిబ్బంది అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మామిడి రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి , ప్రొఫెసర్ జయశంకర్ త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డినియోజకవర్గ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

**-ప్రభుత్వ సలహాదారుమహమ్మద్ అలీ షబ్బీర్-**



కామారెడ్డి, ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సహకారంతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.75.19 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా, ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.30 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. భిక్కనూరులో రూ.20 కోట్ల వ్యయంతో కేజీ నుంచి పీజీ వరకు విద్య అందించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరైనట్లు తెలిపారు. అలాగే, భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతి భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**-వ్యక్తి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు-**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 6



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీసు బృందం శ్రీగాద గ్రామ శివారులో వాహనాలు తనిఖీలు నిర్వహిఒచగా, టియు16 యూసి1567 నంబరు గల ట్రాక్టర్‌లో ఎటువంటి చెల్లుబాటు అయ్యే అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తు న్న కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రానికి చెందిన తోట నర్సింలు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు విచారణలో అతడు బీబీపేట మానేరు నది నుండి సంబంధిత అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తవ్వి ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నట్లు అంగీకరించడంతో, ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో ట్రాక్టర్‌తో పాటు ఇసుకను స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించిందని ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు మండలంలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణా విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143